# గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెలో భాగంగా వంటావార్పు కార్యక్రమం





**వలిగొండ, జూలై 13(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమ్మె 8 వ రోజు కు చేరుకుంది వలిగొండ మండల కేంద్రము లో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమ్మె లో భాగంగా బతుకమ్మ ఆడి కెసిఆర్ ప్రభుత్వం మీద పేరడీ పాట పాడుతూ పాటలు ఆడారు. మరియు వంటవార్పు కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గ్రామ పంచాయతీ జేఏసీ రాష్ట్ర నాయకులు వడ్డేబోయిన వెంకటేశం కొండే నర్సింహ, ఎడవెల్లి ఎలమయ్య, సూరారం మధు, నిల రాజు, పోలేపాక రాజు, కాసాని జగతయ్య, కందుల లింగాస్వామి, శ్రీనివాస్, స్వామి, ఎల్లంకి స్వామి, పోలేపాక రాములు, కౌసల్య, మట్టిపెల్లి లింగస్వామి, దేశపాక అంజయ్య, గంగపురం సురేందర్, పోలేపాక లలిత రేణుక, ఇక్కుర్తి పుష్ప, బుంగమట్ల శంకరయ్య మైసోల్ల లక్ష్మయ్య, భారతమ్మ, లింగమ్మ ,సుగుణమ్మ, శ్రీరాములు, మల్లయ్య, కందుల ఉప్పలయ్, రాము, ఉదయ్ వివిధ గ్రామాల పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తిరిగి పదవి చేపట్టిన సర్పంచ్




**వలిగొండ, జూలై 13(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామంలో ఇటీవల కొంతమంది గిట్టని వ్యక్తులు అవిశ్వాస తీర్మానంతో గ్రామ సర్పంచ్ సస్పెన్షన్స్ కు గురయ్యారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ పసల అన్నా మేరీ తన నిజాయితీని నిరూపించుకునేందుకు కోర్టు మెట్లు ఎక్కింది. దీనితో తన పంతం నేగ్గించుకుని కలెక్టర్ ఆదేశాల మేరకు తిరిగి తన పదవిని దక్కించుకుంది. కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీ ధ్రువీకరణ పత్రాన్ని మీడియా సమావేశంలో ప్రవేశపెడుతు తాను ఈరోజు నుంచి సర్పంచ్ పదవిలో కొనసాగుతూ గ్రామ అభివృద్ధిలో తన శాయశక్తుల కృషి చేస్తానని ఆమె పత్రికా విలేకరుల సమావేశంలో కరాకండిగా తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ తనపై కుట్రపూరితంగా చేసిన అభియోగాలను కాలరాస్తూ గ్రామ ప్రజలందరి ఆశీస్సులతో తనకు ఈ పదవి లభించిందని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వీసం నరేందర్, మాజీ ఎంపీటీసీ గుండు శేఖర్, ఎడవల్లి యాదయ్య, గుడి చైర్మన్ నానమాల ఉప్పలయ్య, వార్డు మెంబర్ వెంకటేశం, రామకృష్ణ, స్వామి పరకాల ముత్యాలు, కలుకూరి శంకరయ్య, శౌరి పాపయ్య, నరసింహ, నరసింహ చారి, వెంకట నరసింహ, మల్లం బాలకృష్ణ, మహేష్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**వలిగొండ, జూలై 13(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండలం, నాగారం గ్రామానికి చెందిన అంజలి తండ్రి అరుణ్ కుమార్ కి విటమిన్స్ లోపం వల్ల ఆరోగ్య సమస్యలు రావడం తో వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 3 లక్షల రూపాయల లెటర్ అఫ్ క్రెడిట్ పత్రాన్ని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి అందజేశారు. ఇదే మండలానికి చెందిన వెల్వర్తి గ్రామంలో నివసించే కులుకూరి సాయి కుమార్ అనారోగ్యంతో బాధపడుతుండగా ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 2.5 లక్షల లెటర్ అఫ్ క్రెడిట్ పత్రాన్ని ఆందజేశారు. భువనగిరి మండలం, అనాజ్ పూర్ గ్రామానికి చెందిన స్వామి అనే వ్యక్తికి కాలు ఆపరేషన్ నిమిత్తం 1.5 లక్షల రూపాయల పత్రాన్ని అందజేశారు. ముగ్గురి పేషంట్లకు గాను మొత్తం 7 లక్షల రూపాయల పాత్రలని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలి

- గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు సంఘీబావం ప్రకటించిన మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూలై 13(తీన్మార్ న్యూస్):**



ఇబ్రహీంపట్నం నియోజక వర్గం, మంచాల మండల కేంద్రం లో జూలై 06 గురువారం రోజు నుండి జరుగుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది దీక్ష శిబిరంలో వారికి సంఘీభావంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి సంఘీభావం ప్రకంటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది దీక్షలు జరుగుతున్నాయని వారి న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు చేపట్టిన సమ్మెతో నైన ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆన్నారు.ఏ ప్రభుత్వ ఉద్యోగి లేనంత తక్కువ జీతం రూ.8500/- ఇస్తూ పని మాత్రం ఎక్కువ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి లేనట్టుగా గ్రామపంచాయతీ సిబ్బందికి మాత్రం 51 జీవో ప్రకారం మల్టీపర్పస్ విధానం ద్వారా అన్ని రకాల పనులు చేయాలని నిబంధనలు పెట్టారని అన్నారు. కార్మికులకు రాని పనులు చేయించడం పట్ల చాలామంది కార్మికులు కరెంట్ షాక్ తో, డ్రైవింగ్ రాక ట్రాక్టర్ బోల్తా పడి చాలామంది కార్మికులు చనిపోయారని చెప్పారు. ముఖ్యంగా కరోనా వైరస్ కాలంలో ప్రాణాలకు తెగించి ముందుండి గ్రామాల్లో పారిశుద్ధం పనులు అందించారని అన్నారు. ముఖ్యంగా కరోనా విపత్కర పరిస్థితుల్లో అన్ని గ్రామపంచాయతీల సిబ్బందికి నిత్యవసర సరుకులతోపాటు శానిటైజర్స్, మాస్క్, ఆర్థిక సహాయం అందజేశానని గుర్తు చేశారు. కనీస వేతనం లేకుండా కుటుంబ పోషణ భారంగా మారిందని నిత్యవసర సరుకుల ధరలు కూడా పెరగాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య కార్డులను అందించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది, ఎంపీటీసీ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు లింగం గౌడ్, కమలాకర్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్, చరణ్ ముదిరాజ్, గోవర్ధన్ రెడ్డి, ధనరాజ్, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు మీరు చేసి... మమ్మల్ని విమర్శిస్తారా....!

- ఎన్నికల ముందు అప్పులని ఎన్నికల తర్వాత అస్తులెట్లా వచ్చాయి....?
- సరైన విచారణ జరపాలని డిమాండ్
- దుబ్బాక ఎంపీటీసీ మదూరి జ్యోతి రామచందర్ రావు

**భువనగిరి జిల్లా బ్యూరో చీఫ్, జూలై 13(తీన్మార్ న్యూస్):**



తప్పులు, అవినీతి, ఆక్రమాలు మీరు చేసి మమ్ములను విమర్శించడం ఏమిటని దుబ్బాక ఎంపీటీసీ మదూరి జ్యోతి రామచందర్ రావు విమర్శించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చి తన స్థాయిని మరిచి ఎంపిటిసి అయిన నన్ను టార్గెట్ చేసి ఎమ్మెల్యే విమర్శించడం ఇది ఆయనకు ఎంత మాత్రం తగదని ఆమె అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ముందు అప్పుల పాలై ఎన్నికల తర్వాత ఇన్ని కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ఆమె ప్రశ్నించారు. నేను రేషన్ షాప్ ద్వారా పిడిఎఫ్ బియ్యం అమ్మి వచ్చిన కమిషన్ తో జీవనం సాగించాను. కానీ రాజకీయ జీవితాన్నిచ్చిన కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ ద్వారా వచ్చిన పదవిని అమ్ముకొని ఆస్తులు, అంతస్తులు కూడబెట్టకోలేదని ఆమె ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ టికెట్టు ద్వారా గెలిచి ఎంపీటీసీ అయినానని ఎక్కడ పార్టీని అమ్ముకోలేదని ఆమె అన్నారు. మా గ్రామానికి ఇది కావాలని ఎవరైనా అడిగితేనో, ప్రశ్నిస్తేనో ఎమ్మెల్యే తట్టుకోలేడని కోపంతో ఊగిపోయి అరుస్తారని ఆమె ఆరోపించారు. ఎవరైనా మా వీధికి సమస్య ఉంది పరిష్కారం కావాలని అడిగితే తాగి మాట్లాడుతున్నావా నీకు ఎవరు తాపించి పంపించారో నాకు తెలుసు అని వారిని బెదిరిస్తారని ఆమె అన్నారు. నాకు ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తున్నానని దానిని తట్టుకోలేని గ్రామ సర్పంచ్ వారి అనుచరులు నాపై విమర్శలు చేస్తున్నారన్నారు. గ్రామంలో ఎస్సీలకు సంబంధించిన సర్వేనెంబర్ 397 లోనీ భూమిని ఎవరూ ఆక్రమించుకున్నారో తెలుసునని, ఎవరూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు తెలుసని, అయినా వారికే ఎమ్మెల్యే వత్తాసు పలుకుతూ ఇతరులను విమర్శించడం ఆయన స్థాయికి తగదు అన్నారు. ఇద్దరు, ముగ్గురు విలేకరులకు డబ్బులు ఇచ్చి తప్పుడు వార్తలు వాయించుకుంటున్నారని ఎమ్మెల్యే అనడం సరికాదని, అలా అయితే మిగతా విలేకరులందరినీ నీవు అలాగే మేనేజ్ చేస్తున్నావా అని ఆమె ప్రశ్నించారు. తప్పుడు వ్యక్తుల మాటలు విని తప్పుడు నిర్ణయాలు తీసుకొని ప్రజలకు దూరమై పరాజయం పాలయ్యే పరిస్థితులు వచ్చాయన్నారు.

## ఘనంగా దివంగత పూసర్ల రజినీకాంత్ 16వ వర్ధంతి వేడుకలు

**సూర్యాపేట టౌన్, జూలై 13(తీన్మార్ న్యూస్) :**


జిల్లా కేంద్రలో ని ఖమ్మం క్రాస్ రోడ్డు లో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర రజినీకాంత్ మిత్ర బృదం ఆధ్వర్యంలో కీ. శే.పూసర్ల రజినీకాంత్ 16వ వర్ధంతి సందర్భంగా గురువారం వృద్దులకు చీరెలు పంపిణీ చేసి, కేక్ కట్ చేసి చిత్రపటానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ చిన్న నాటి స్నేహితు డు రజినీకాంత్ భౌతికంగా లేకున్నా మా అందరి హృదయాలలో ఎల్లప్పుడూ ఉంటాడు, వారి మా కళ్ళ ముందు ఎప్పుడు మేము ఆడి,పాడుకున్న ఆటలు ఎన్నటికీ మర్చిపోము వారు ఎక్కడ ఉన్న తన ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటమని అన్నారు. ఈ కార్యక్రమం లో సాజిత్ ఖాన్, చిన్న, యూసబ్, దేవేందర్, ఉప్పల మధు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ అధికారంలో ఉందా..? ప్రతిపక్షంలో ఉందా..?

- రాయల నాగేశ్వరరావు

**పాలేరు, జూలై 13(తీన్మార్ న్యూస్):**



అధికారంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసనకు, ధర్నాకు, రాస్తారోకో కు పిలుపునివ్వడం ఇన్నిరోజులు చూశాము. అధికారంలో ఉన్న ప్రభుత్వం, పార్టీ రోడ్ ఎక్కి ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే చూస్తున్నామని టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. గురువారం తీన్మార్ న్యూస్ ప్రతినిదితో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన హాట్ కామెంట్స్ చేసారు. రోజూ రోజుకు బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతుంది అని తెలిసే అధికారంలోకి వచ్చే అవకాశం లేదని ముందుగానే తెలిసి బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్రకు ముందుగానే సిద్ధపడినట్లు తెలిసింది అని యద్దేవ చేశారు. టీపీసీసీ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తున్నారని, అసలు టీపీసిసి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో రైతుకు ఉచిత విద్యుత్ ఇవ్వద్దని అని అన్నారా....? నాణ్యమైన విద్యుత్ గురించి మాత్రమే మాట్లాడారు...అది కూడా 3 గంటలు అనలేదు 8 గంటలు అన్నారు..నిజం ప్రజలు తెలియ కింద దానిని పక్కత్రోవ పట్టించడానికి అధికార పార్టీ నీచ రాజకీయానికి తెర లేపింది అన్నారు. అసలు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ అంటే రైతు సంక్షేమ పార్టీ అని ప్రజలకు తెలుసు అన్నారు. రైతు రుణ మాఫీ, ఉచిత విద్యుత్ మొదలు పెట్టిందే కాంగ్రెస్ అని, అటువంటి పార్టీ రైతులకు వ్యతిరేక పార్టీ అని ముద్ర చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాన తంటాలు పడుతుందని అది ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఎవరు ఆపలేరని, అబద్దాలను ప్రజలు గ్రహించే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన అన్నారు. ఇలాంటి అసత్య ప్రచారం ప్రజలు నమ్మరని, ప్రజలు కాంగ్రెస్ తోనే ఉన్నారు అన్నారు.

## నందివనపర్తి వసంత, కర్ణగుడా అలివేణికి అంగన్వాడి టీచర్లుగా పదోన్నతి

**యాచారం, జూలై 13(తీన్మార్ న్యూస్):**

ఐసిడిఎస్ ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు పరిధిలో ఇబ్రహీంపట్నం మండలం కర్ణ గూడ గ్రామం, యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో అంగన్వాడీ ఆయాలుగా పనిచేస్తున్న ఇద్దరికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సిడిపివో శాంత శ్రీ ఆధ్వర్యంలో పదోన్నతి పత్రాన్ని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని నంది వనపర్తి గ్రామానికి చెందిన వసంత రామచంద్రర్, కర్ణంగూడెం గ్రామానికి చెందిన అలివేణి వెంకటేశు లకు, అంగన్వాడీల లో ఆయాల్ గా ఉన్నవారికి అంగన్వాడి టీచర్గా పదోన్నతులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పదోన్నతులు పొందిన సందర్భంగా టీచర్లు సిడిపిఒ శాంతి శ్రీ, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



# చేసేది అక్రమ రవాణా.. ఆపై అతివేగం..





- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇసుక మాఫియా
- అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం

**పెబ్బేరు,జూలై 13(తీన్మార్ న్యూస్):**

అసలే అక్రమంగా తరలిస్తున్న ఇసుక.. ఆపై అతివేగం.. అనుభవంలేని, లైసెన్స్ లేకుండా.. ఇష్టారాజ్యమైన డ్రైవింగ్‌తో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మితిమీరిన వేగం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోంది. వేగంగా దూసుకొస్తున్న వాహనాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో..? అన్న అభద్రతాభావంలో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. అధిక లోడుతో అతివేగంతో వచ్చిన ఇసుక ట్రాక్టర్ బుల్లెట్ బైకు(%ఖూ07+ఖీ%2070)ను ఢీకొట్టడంతో గద్వాలకు చెందిన వ్యక్తి బొచ్చు చిన్నా అనే వ్యక్తికి తీవ్రగాయాలతో పాటు ఎడమ కాలు విరిగింది.ఈ సంఘటన పెబ్బేరు మండలంలోని బైపాస్ సమీపంలో ఆనంద్ ఉడిపి హొటల్ దగ్గర జరిగింది.ట్రాక్టర్ ఇంజన్ నంబర్(%ఖూ39ఖీజు% 0924) ట్రాలీ నంబర్ (%ఖూ39చీజీ%8397) డ్రైవర్ చాకలి రాఘవేందర్ (17) మైనర్ బాలుడు అతివేగంతో రావడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెపుతున్నారు.బొచ్చు చిన్నా అనే వ్యక్తి గతంలో డీకే అరుణ కుమార్తె కారు డ్రైవర్ గా పనిచేసాడని సమాచారం.అడ్డు అదుపులేకుండా వేగంగా ప్రయాణిస్తున్న ఇసుక వాహనాలపై రవాణా శాఖ కొరడా ఝులిపించాల్సి అవసరం ఉన్నా..ఆ దిశగా ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. అడపాదడపా తనిఖీలు చేస్తూ వదిలేస్తుండటంతో భయం లేకుండా పోతోంది.లైసెన్స్‌లు లేకుండా వాహనాలను నడుపుతున్నా చర్యలు లేకపోవడంతో దర్జాగా డ్రైవింగ్ చేస్తున్నారు.అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎలాంటి చర్యలు లేకపోవడంతో అతి వేగానికి కళ్లెం పడటం లేదని మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఇసుక ట్రాక్టర్ల వేగానికి కళ్లెమేది ...?**

మండలంలోని రంగాపురం రాంపురం గ్రామాల్లో కృష్ణానది, శాఖాపురం ఊక చెట్టు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారుల కళ్లెదుటే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా నిలువరించలేకపోతున్నారు. అధికారులెక్కడ చూస్తారోనన్న భయంతో అక్రమ రవాణాదారులు ట్రాక్టర్ల స్పీడును పెంచుతూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. అతివేగం ప్రమాదమని తెలిసినా ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. లైసెన్స్‌లు లేని డ్రైవర్లు, లేబర్లే డ్రైవర్లుగా అవతారమెత్తుతూ ట్రాక్టర్లను తోలుతుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయి.

**రెండు నెలల క్రితం అతివేగంతో నడుపుతూ యువకుడు మృతి**

గతంలో మే 18.2023 నాడు మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన శివశంకర్ (17) అనే బాలుడు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ అతి వేగంగా నడపడంతో ట్రాక్టర్ పైన ఉన్న శివశంకర్ టైర్ల కింద పడి మృతి చెందాడు. ఈ సంఘటన జరిగి రెండు నెలలు కాకముందే మరో సంఘటన చోటుచేసుకుంది అంటే ఇసుక మాఫియా రోడ్డుపై అడ్డు అదుపు లేకుండా నడుపుతున్నారని ఇట్లే అర్థమవుతుంది. ముందుగా ప్రాణాలతో చేలాగాటమాడుతున్న రాంపురం ఇసుక మాఫియా వ్యక్తులు సత్యనారాయణ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఎంకే.మూర్తి, వెంకటేశ్వరెడ్డి, బాలరాజు వీరిపై చర్యలు తీసుకుంటే అక్రమంగా జరిగే ఇసుక రవాణా చేసే వ్యక్తులకు కొంచమైన చలనం వస్తుందని స్థానికుల ఆరోపణ.ఈ ట్రాక్టర్లను ఆపి ప్రశ్నించిన వారికి ఇసుక మాఫియా నుంచి బెదిరింపులు వస్తున్నాయి. అంతే కాదు ఏకంగా జర్నలిస్ట్ నే చంపడానికి ప్రయత్నించారు. ఇంత జరిగిన పోలీసులు ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి సంఘటనలు ఇంకెన్ని జరుగుతాయో వేచి చూడాల్సిందే...



# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళ మహేష్ గౌడ్



**యాచారం, జూలై 13(తీన్మార్ న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీనియర్ నాయకులు తాళ్ళ మహేష్ గౌడ్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం మాల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచనల మేరకు సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు నల్లవెల్లి జంగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ పరిశీలకులు తాళ్ళ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ బలోపేతానికై కృషి చేయాలని కోరుకుంటూ కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ ని బలోపేతం చేస్తు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మళ్లీ మరోసారి గులాబీ జెండా ఎగరేసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో యాచారం మండల జెడ్పీటీసీ చిన్నోల జంగమ్మ యాదయ్య, జిల్లా నాయకులు కల్లూరి శివ, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు అశోక్, కార్యదర్శి గులాం షోయల్, యాత్ అధ్యక్షుడు కల్లూరి గొపి, కార్యదర్శి గిరి సోమయ్య, యాచారం మండల ఎస్సి విభాగం ప్రధాన కార్యదర్శి పోలే మహేష్, బిసి సెల్ ఉపాధ్యక్షుడు కొండల్, మైనారిటీ విభాగం అధ్యక్షుడు రఫిక్, నాయకులు పాండు, వెంకటేష్, రాంరెడ్డి, యాధయ్య, సాయిలు, యాదయ్య, వెంకటయ్య, మదార్, శివరాజ, నరేందర్ రెడ్డి, యువ నాయకులు బట్టు రాము, పోలే జంగయ్య, శివ కుమార్, వంశీ, శ్రీశైలం, శివ, మహేష్, శంకర్, వంశీ తధితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి



**రాజోలి, జూలై 13(తీన్మార్ న్యూస్):**

మండలంలోని మాన్ దొడ్డి గ్రామము లో ఉన్న అంగన్ వాడి సెంటర్ లను రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి అని ఆయన అన్నారు. అప్పుడే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు సహాయపడుతుంది అని ఆయన అన్నారు. సంవత్సరం లోపు పిల్లలు అందరికీ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలి అని ఆయన అన్నారు. పిల్లలు వయసుకు తగ్గ బరువు ఉండే విధంగా చూడాలని ఆయన అన్నారు. పిల్లలకు సరియైన పద్ధతిలో పౌష్టిక ఆహారం ఇచ్చినప్పుడు వారిలో ఎదుగుదల కనపడుతుంది అని ఆయన అన్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్న పిల్లలు ఆట పాట లతో పాటు చదువులలో హుషారుగా తప్పకుండా ఉంటారని ఆయన అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలకు, తల్లులకు వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్య సలహాలు సూచనలు ఆరోగ్య పరమైన సూత్రాలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాజోలి మండలం ఐసిడిసి సూపర్ వైజర్ పుష్ప, రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, అంగన్ వాడి టీచర్లు సుశీల, లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా ఆలేరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం..**

నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఆలేరు మిల్క్ చిల్లిజ్ సెంటర్ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తో దుమ్ దాం కార్యక్రమాల తో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వవిప్ గొంగిడి సునీత, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు మోతుపల్లి నరసింహులు, మాజీ శాసనసభ్యులు బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర టేస్కబ్ వైస్ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్ మరియు పాలక సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు రైతులు, బిఆర్ఎస్ శ్రేణులు, మోత్కుపల్లి అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వివక్షకు గురవుతున్న విద్యా వ్యవస్థ





- ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్

**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 13(తీన్మార్ న్యూస్):**

గత దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ, వివక్షకు గురై, పెద్ద సంక్షోభంలో పడిపోయిందని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో ఆయన విద్యార్దులను, గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 వేల బడులుండగా కేవలం 6 శాతం బడుల్లో మాత్రమే విద్యా హక్కు చట్టం అమలు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి బడ్జెట్లో 10.89 శాతం బడ్జెట్ విద్యకు కేటాయించిన ప్రభుత్వం, ప్రస్తుతం 6.57 శాతం బడ్జెట్ మాత్రమే కేటాయించి, విద్యను వివక్షకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 18 వేల మంది ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గత రెండు సంవత్సరాలుగా స్కావేంజర్స్ లేరని, అటెండర్స్ లేరని ఆయన అన్నారు. "మన ఊరు - మనబడి - మనబస్తీ" కార్యక్రమం నత్తనడకన సాగుతోందని ఆయన అన్నారు. పన్నెండు రకాల మౌళిక వసతులతో 9,123 బడులను, రూ! 3,497 కోట్లతో అభివృద్ధి చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఫిబ్రవరి 2023 వరకు కేవలం 1240 బడుల్లో మాత్రమే మన ఊరు- మనబడి పనులు పూర్తి అయ్యాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ/ ఎస్టీ/ బిసి/ మైనారిటీ గురుకులాలు అత్యధికంగా ప్రైవేటు భవనాల్లో, అరకొర సౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ గురుకులాల్లో నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం అందించడం లో విఫలమవుతున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, జాతీయ స్థాయి కమీషన్లు చెప్పిన ప్రకారం విద్య కోసం బడ్జెట్లో 20 శాతం బడ్జెట్ కేటాయించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, అన్ని పాఠశాలల్లో స్కావేంజర్స్ ను, అటెండర్లను, వెంటనే నియమించాలని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేస్తూ, ప్రైవేటు పాఠశాలల్లోని అధిక ఫీజులను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం అందించి, దేశ భవిష్యత్తును కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు దంతూరి భాగ్య, జమ్ముల యమున, విద్యార్థుల తల్లిదండ్రులు దంతూరి కవిత, గాజరాజు రేణుక, బొక్క పావని, మరియు 6,7,8,9, తరగతులకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర ను విజయవంతం చేయండి

- మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటయ్య
- టిఏస్సిపిఏస్ఈయు జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్

**సూర్యాపేట టౌన్, జూలై 13(తీన్మార్ న్యూస్):**

పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర వాల్ పోస్టర్లను సూర్యాపేట మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటయ్య, టి ఏస్ సి పి ఏస్ ఈ యు జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్కపాక ప్రవీణ్ మాట్లాడుతూ సీపీఏస్ విధానం రద్దు చేయాలని పాత పెన్షన్ పునరుద్ధరించాలని అన్నారు. 18 న సూర్యాపేట లో జరిగే బస్సు యాత్ర లో ఉద్యోగులు అధిక సంఖ్య లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుంగపట్ల గోపాల్ , గుణగంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ

**భువనగిరి టౌన్, జూలై 13(తీన్మార్ న్యూస్):**



పట్టణంలోని ఇంద్రనగర్లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ నోట్ బుక్స్ మరి పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. పాఠశాల ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, సోమ కృష్ణమూర్తి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కట్కూరి గన్నారెడ్డి ద్వితీయ వర్దంతి వేడుకలు

- 46వ వార్డు కౌన్సిలర్ కట్కూరి కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో వాణిజ్య భవన్ వద్ద అల్పాహారం పంపిణీ
- కొత్తబస్టాండు ప్లై ఓవర్ వద్ద అన్నదానం



**సూర్యాపేట టౌన్, జూలై 13(తీన్మార్ న్యూస్) :**

మున్సిపల్ చైర్మన్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రజలకు సేవలు అందించిన దివంగత నాయకులు కట్కూరి గన్నారెడ్డి కలకాలం ప్రజల హ్రృదయాలలో నిలిచిపోయి వుంటారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. ప్రజా నాయకులు కట్కూరి గన్నారెడ్డి ద్వితీయ వర్దంతి సందర్భంగా ఆయన కుమారులు కౌన్సిలర్ కట్కూరి కార్తిక్ రెడ్డి, కపిల్ రెడ్డి ఆధ్వర్యంలో వాణిజ్య భవన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అల్పాహారం కార్యక్రమంలో సంకినేని వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నారెడ్డి 40 సంవత్సరాల పాటు రాజకీయాలలో వుండి, ప్రజలకు తన సేవలను అందించారని, వారి కుమారులు తండ్రి ని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కట్కూరి కార్తిక్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, పట్టణ అధ్యక్షులు తొనుకునూరి సంతోష్, గుణగంటి వంశి, కొప్పుల క్రాంతి రెడ్డి, బిట్టు నాగరాజు, సలీం, సైదులు, విజయక్రిష్ణ, లక్ష్మి నరసింహ తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం కొత్తబస్టాండ్ ప్లై ఓవర్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బైరు శైలేందర్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత





- గొప్ప మనసు చాటుకున్న పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు
- రూ.10000/- ఆర్థిక సహాయం అందజేత

**యాచారం, జూలై 13(తీన్మార్ న్యూస్):**

యాచారం మండలం, మొండి గౌరెల్లి గ్రామానికీ చెందిన కర్నాటి యాదయ్య ముదిరాజ్(37), కర్నాటి నారమ్మ(50) చౌదర్పల్లి గేటు వద్ద ఫంక్షన్ కి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకులు ఇద్దరూ మృత్యువాత పడ్డారు. కుటుంబం ఒక్కసారిగా అనాధలు కావడంతో విషయం తెలుసుకున్న పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు అందుబాటులో లేకున్నా ఫౌండేషన్ సభ్యుల ద్వారా రూ.10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబం ఆర్థిక సహాయం చేసినందుకు పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



**ములుగు, జులై 13 (తీన్మార్ న్యూస్):**

నూతన వధూవరులను సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆశీర్వదించారు. గురువారం ములుగు మండలం కాసిందేవి పేట గ్రామానికి చెందిన కీ.శే. మహ్మద్ రియాజ్ మైబూబీ దంపతుల కూతురు సల్మా యాకూబ్ పాషా ల వివాహం ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ ఫంక్షన్ హాల్ జరగగా హాజరైన తస్లీమా నూతన వధూవరులను ఆశీర్వదించారు, తస్లీమా వెంట తదితరులు ఉన్నారు.

## హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 15 లింగ వివక్షత చూపుతోంది

- న్యాయవాది ఎస్.ఆర్.ఆంజనేయులు



హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 15 లింగ వివక్షకు కారణం అవుతుందని న్యాయవాది ఎస్.ఆర్.ఆంజనేయులు అన్నారు. ఓ హిందూ మహిళ తన సొంత నైపుణ్యంతో ఆస్తిని సంపాదించినా ఎలాంటి వీలునామా రాయకుండా చనిపోతే ఆమెతో పాటు ఆమె భర్త చనిపోతే హిందూ వారసత్వ చట్టం నిబంధనల కారణంగా ఆ ఆస్తి భర్త తరఫు బంధువులకే చెందుతోంది.మహిళ తరఫు కుటుంబానికి ఎలాంటి హక్కులు ఉండడం లేదు ఇది అన్యాయమని ఆయన అన్నారు. హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 15 లింగ వివక్షత చూపుతోంది. ఇలా జరిగితే మహిళ తరఫు కుటుంబీకులు రాజ్యాంగబద్ధతను ప్రశ్నిస్తూ హైకోర్టును మరియు సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని న్యాయవాది ఎస్.ఆర్.ఆంజనేయులు పేర్కొన్నారు.

## పూర్తయిన జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు

**ములుగు, జులై 13 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాల వారి, జిల్లా కలెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారము హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాల కొరకు జిల్లా స్థాయి ప్రవేశ ఎంపికలు టిఎస్ఆర్ జెసి జాకారంలో నేడు ముగిసినవి. మండల స్థాయిలో మెరిట్ సాధించిన విద్యార్థులు నిన్న గురువారం ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో మెరిట్ సాధించిన విద్యార్థులు ఈనెల 24 నాడు హకీంపేట మేడ్చల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంటారని మరియు ఒక రోజు ముందే అక్కడ చేరుకోవాల్సిన ఉంటుందని డి వై ఎస్ ఓ పివిఆర్ చారి ఒక ప్రకటనలో తెలియజేసినారు ఈ సెలెక్షన్లకు జి .మల్లయ్య, మదన్ మోహన్, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, లవనిక, కృష్ణ, లావణ్య, కోచ్ అసిలాల్, పి.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేకుల షెడ్డులో స్కూలు నడుపుతున్న సన్రైజర్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కమిటీ డిమాండ్**

**ములుగు, జులై 13 (తీన్మార్ న్యూస్):**



కనీస వసతులు లేకుండా రేకుల షెడ్డులో షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా విద్యార్థుల జీవితాలు ఆడుకుంటున్న సన్రైజర్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని %ూా×ూఖీ% జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ ఒక ప్రకటన లో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు విద్యాశాఖ అధికారులకు చెప్పినప్పటి కూడా అధిక ఫీజులు తీసుకుంటూ తల్లిదండ్రులను విద్యార్థులను భయాందోళన గురిచేస్తుంది స్కూల్ పై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు తల్లిదండ్రులు న్యాయం చేయాలని ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నాయి తక్షణమే ఆ స్కూల్ సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు.

## పోడు భూముల పట్టా అందుకున్న ప్రతిపక్ష నేత ఎమ్మెల్యే సీతక్క తల్లిదండ్రులు





**ములుగు, జులై 13 (తీన్మార్ న్యూస్):**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కి సంక్షేమ పథకాల్లో ఇలాంటి బేషజాలు లేకుండా ప్రతిపక్ష నాయకులకు సైతం అందించడమే కాకుండా ఇలాంటి గొప్ప పథకాలు అందరికీ ఉపయోగపడుతున్నాయని మరోసారి నిరూపితమైంది. అడవి బిడ్డల దశాబ్ధాల కల కేసీఆర్ నెరవేర్చారు. పోడు భూములపై హక్కుల కోసం గిరిజనులు చేస్తున్న పోరాటం గుర్తించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆదివాసీ బిడ్డలకు ప్రభుత్వం పోడు పట్టాలు అందిస్తుంది. దశాబ్ధాలుగా తెలంగాణలో పోడు భూముల హక్కుల పోరు కెసిఆర్ తో సాధ్యమైంది. గురువారం ములుగు మండలంలోని సీతక్క స్వగ్రామం జగ్గన్నపేటలో అధికారులు పోడు భూమి పట్టాలు అందజేశారు. లబ్ధిదారుల్లో ప్రతిపక్ష నేత ములుగు ఎమ్మెల్యే సీతక్క తండ్రిగారైన ధనసరి సమ్మయ్య పేరుమీద 1- 17 గుంటల భూమి సంబంధించిన పత్రాలు అందించారు. పోడు పట్టాలు చూసి సంతోషం వ్యక్తం చేసిన సీతక్క తల్లిదండ్రులు. సుదీర్ఘంగా కసరత్తు చేసిన కేసీఆర్ ప్రభుత్వం పోడు పట్టాల పంపిణీ దిగ్విజయంగా జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు, గిరిజనేతరులు కలిపి 12 లక్షల 49 వేల ఎకరాల భూముల్లో సాగు చేసుకుంటున్నారు. వీటిపై హక్కుల కోసం 4లక్షల 14 వేల మంది అడవి బిడ్డలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. నూతనంగా పోడు పట్టాలు పొందిన గిరిజనులకు ప్రభుత్వం రైతుబంధును కూడా వర్తింపచేయనుంది. ఇప్పటికే ఆర్వో ఎఫ్ ఆర్ ద్వారా రైతుబంధు పొందుతున్న వారితోపాటు నూతనంగా పోడు పట్టాలు అందుకోబోతున్న గిరిజనులతో జాబితాను రెడీ చేసింది. ఎట్టకేలకు తెలంగాణ దశాబ్ధి సంబురం వేళ తమ దశాబ్ధాల కల నెరవేరుతుండటంతో అడవి బిడ్డల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో ములుగు జడ్పిటిసి సకినాల భవాని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి జగ్గన్నపేట ఎంపీటీసీ పోరిక విజయ్ రామ్ నాయక్ ములుగు మండల ఎమ్మార్వో మరియు ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆలేరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం

**ఆలేరు, జూలై 13(తీన్మార్ న్యూస్):**

నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఆలేరు మిల్క్ చిల్లిజ్ సెంటర్ నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తో దుమ్ దాం కార్యక్రమాల తో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వవిప్ గొంగిడి సునీత, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు మోతుపల్లి నరసింహులు, మాజీ శాసనసభ్యులు బిక్షమయ్య గౌడ్, రాష్ట్ర టేస్కబ్ వైస్ చైర్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్ మరియు పాలక సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, రైతు సంఘం నాయకులు రైతులు, బిఆర్ఎస్ శ్రేణులు, మోత్కుపల్లి అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# అవకాశాల కోసం కృతి కర్బంద ఎదురుచూపు

అక్కినేని ఫ్యామిలీ హీరో సుమంత్ నటించిన 'బోణి' సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి కర్బంద. ఈ అమ్మడు కెరీర్ ఆరంభం వరుస సినిమాలు నిరాశ పరిచాయి. అయినా కూడా అదృష్టం కొద్ది స్టార్ హీరో పవన్ కళ్యాణ్ కి జోడీగా 'తీన్మార్' సినిమా లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. ఆ సినిమా కమర్షియల్ హిట్ అందుకోవడంలో విఫలం అయిన విషయం తెల్సిందే. టాలీవుడ్ లో ఆఫర్లు రాకపోవడంతో కన్నడ సినిమాలు చేస్తూ కెరీర్ ను నెట్టుకు వస్తోంది. మధ్య మధ్యలో తెలుగులో చిన్న చిన్న పాత్రల్లో కనిపిస్తూ వచ్చింది. రామ్ చరణ్ బ్రూస్లీ సినిమాలో కూడా ఈ అమ్మడు నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమాలో చరణ్ సిస్టర్ గా కనిపించింది. ఆ సినిమా కూడా ఈ అమ్మడికి బ్రేక్ ని తెచ్చి పెట్టలేదు. కెరీర్ ముగిసింది అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా బాలీవుడ్ లో వరుస సినిమాల్లో నటిస్తోంది. హిందీలో నటించిన సినిమాలు కొన్ని పర్వాలేదు అన్నట్లుగా నిలవడంతో వరుస ఆఫర్లు దక్కాయి. ప్రస్తుతం ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఇదే సమయంలో సోషల్ మీడియాలో కూడా ఈ అమ్మడు హాట్ ఫోటోలు షేర్ చేస్తుంది. హాట్ బ్యూటీ డోస్ పెంచుతూ ఫోటోలు షేర్ చేస్తూ ఉంది.



## పెళ్లి చేసుకోవడమెందుకు..
# విడిపోవడమెందుకు?

● **పెళ్లి టాపిక్‌పై హీరోయిన్ సదా ప్రశ్నలు**

సదా.. ఒకప్పుడు చిత్ర పరిశ్రమలో టాప్ హీరోయిన్. 'జయం' చిత్రంతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత తెలుగులో వరుస సినిమాలతో పాటు.. తమిళ్ లోనూ నటించింది. విక్రమ్ తో నటించిన 'అపరిచితుడు' చిత్రం సదాకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. అయితే ఆ చిత్రం తర్వాత సదానటించిన చిత్రాలేవీ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. దీంతో క్రమంగా ఇండస్ట్రీలో కనుమరుగైపోయింది. ఇటీవలే సదా సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. బుల్లితెర రియాలిటీ షోలు బీబీ జోడి, నీతోనే డాన్స్ కు సదా జడ్జిగా వ్యవహరిస్తోంది. కాగా, ప్రస్తుతం సదా వయసు 39 సంవత్సరాలు. అయినా ఇప్పటికీ పెళ్లి చేసుకోకుండా సింగిల్ లైఫ్ ను లీడ్ చేస్తోంది. తన తోటి తారలు, స్నేహితులు పెళ్లిళ్లు చేసుకొని పిల్లల్ని కూడా కన్నారు. అయితే సదా మాత్రం సింగిల్ గా ఉండటంతో ఆమె ఎక్కడికెళ్లినా పెళ్లి గురించే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సదా.. తాను ఇంకా పెళ్లి చేసుకోకపోవడానికి గల కారణాలను వెల్లడించింది. పెళ్లి చేసుకుంటే స్వేచ్ఛ కోల్పోతామని తెలిపింది. ఈ రోజుల్లో పెళ్లిళ్లు ఎక్కువరోజులు నిలబడటం లేదని, అందుకే పెళ్లి చేసుకునే ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. 'పెళ్లి చేసుకుంటే స్వేచ్ఛ కోల్పోతాం. నేను ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నాను. నాకు ఇష్టమైన పని చేస్తున్నాను. పెళ్లి చేసుకుంటే ఇవన్నీ ఉంటాయో లేదో నాకు తెలియదు. మనల్ని అర్థం చేసుకునే వ్యక్తులు దొరికితే పర్వాలేదు. లేకపోతే..? ఈ కాలంలో చాలా మంది అంగరంగ వైభవంగా పెళ్లిళ్లు చేసుకుని కొద్దిరోజులకే విడిపోతున్నారు. ఇలా పెళ్లి చేసుకుని విడిపోవడం ఎందుకు..? దానికంటే పెళ్లి చేసుకోకపోవడమే మంచిది కద..!' అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సదా కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.





# నార్నే నితిన్ హీరోగా బన్నీవాస్ చిత్రం

**టాలీవుడ్ ప్రెస్టీజియస్ నిర్మాణ సంస్థల్లో ఒకటైన జీఏ 2 పిక్చర్స్ యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంలో ఎప్పుడూ ముందుంటుంది. అల్లు అరవింద్ సమర్పణలో వైవిధ్యమైన చిత్రాలు నిర్మిస్తూ వరుస హిట్ చిత్రాలను సొంతం చేసుకుంటున్నారు నిర్మాత బన్నీ వాస్. తాజాగా ఈ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.9 సినిమాను ప్రారంభించారు. నార్నే నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం అన్నపూర్ణ గ్లాస్ హౌస్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. దిల్ రాజు కెమెరా స్విచ్ఛాన్ చేశారు. చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. దర్శకుడు మారుతి స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందించారు.**

# భోళాశంకర్ టీజర్ అదుర్స్

**కితాబు ఇచ్చిన నటుడు మహేశ్ బాబు**




మెగాస్టార్ చిరంజీవి వాల్తేరు వీరయ్య వంటి సూపర్ హిట్ చిత్రం తర్వాత భోళా శంకర్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇటీవలే భోళా శంకర్ సినిమా టీజర్ విడుదలై మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. చిరు భోళా శంకర్ టీజర్ కి సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రశంసలు దక్కాయట. ఈ విషయాన్ని స్వయంగా చిత్ర దర్శకుడు మెహర్ రమేష్ తెలియజేశాడు. భోళా శంకర్ సినిమా ఆగస్టు 11న విడుదల కాబోతుంది. సినిమా ప్రమోషన్ లో భాగంగా దర్శకుడు మెహర్ రమేష్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భోళా శంకర్ టీజర్ చూసిమహేష్ బాబు ఫోన్ చేశారు. టీజర్ పై తన ఆసక్తిని తెలియజేశారు. అంతే కాకుండా టీజర్ లో ఉన్న మహతి స్వరసాగర్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ని ప్రశంసించారు అంటూ మెహర్ రమేష్ తన ఆనందాన్ని పంచుకున్నాడు. మహేష్ బాబు టీజర్ ను నచ్చడంతో విడుదలైన తర్వాత చూసే అవకాశాలు కూడా ఉన్నాయి. మహేష్ బాబు.. మెహర్ రమేష్ అత్యంత సన్నిహితులుగా పేరు పడింది. ఇద్దరి కాంబోలో సినిమా వచ్చి అట్టర్ ఎ÷-లాప్ అయింది. అయినా కూడా ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం కారణంగానే భోళా శంకర్ సినిమా టీజర్ గురించి మహేష్ బాబు స్పందించారు. భోళా శంకర్ సినిమా సక్సెస్ అయితే దర్శకుడు మెహర్ రమేష్ తనకు ఉన్న పరిచయాలతో మహేష్ బాబు మొదలుకుని ఎంతో మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకోవచ్చు. మరి భోళా శంకర్ ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM